సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పది

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

గోశిక చంద్రమౌలిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 29 : విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దే అవకాశం కేవలం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని, అందుకే సమాజంలో వారి పాత్ర ఎంతో గొప్పదని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలో జరిగిన ఉపాధ్యాయుడు గోశిక చంద్రమౌలి పదవీ విరమణ సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎంతో శ్రమకోర్చి విద్యార్థులను తీర్చిదిద్ది వారికి ఉజ్వల భవిష్యత్ అందిస్తున్నారని పేర్కొన్నారు. చంద్రమౌలి 28 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ పున్న గణేశ్, మహ్మద్ ఇబ్రాహీం, ఎంఈఓ, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులు

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కృష్ణకాంత్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29: ఉపాధ్యాయులు సమాజానికి మార్గ నిర్దేశకులని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్‌ను ఆదివారం పట్టణంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. కృష్ణకాంత్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుడు చిత్తశుద్ధి, క్రమశిక్షణ, అంకితభావంతో పని చేస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం ఎంఈఓలుగా బాధ్యతలు చేపట్టిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, నాయకులు చిట్టిబాబునాయక్, బనావత్ సైదులునాయక్, తిరుపతినాయక్, బాలాజీనాయక్, రవినాయక్, లక్ష్మణ్‌నాయక్, వెంకన్న, స్కైలాబ్‌నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ వైస్ చైర్మన్‌కు మాజీ ఎమ్మెల్యే భగత్ పరామర్శ


శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

తిరుమలగిరి(సాగర్), సెప్టెంబర్ 29: మండలంలోని శ్రీరాంపల్లి గ్రామానికి చెందిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్‌రెడ్డి మాతృమూర్తి ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ఆదివారం గ్రామానికి వెళ్లి శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, నాయకులు యడవెల్లి మహేందర్‌రెడ్డి, పిడిగం నాగయ్య, ఏడుకొండలు, పోతుగంటి తిరుమలేశ్, పగడాల పెద్దిరాజు, నాసర్‌రెడ్డి, నాగెండ్ల వెంకట్‌రెడ్డి, మేకల కార్తీక్‌గౌడ్, రమేశ్‌నాయక్, ఇస్రం నగేశ్, బాను రాథోడ్, మల్లిఖార్జున్, బాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రామాంజి పాల్గొన్నారు.

దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా జమున

జమునను అభినందిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 29 : దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా కొండమల్లేపల్లికి చెందిన నాయిని జమునా మాధవరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా తగుల్ల సర్వయ్య, కమిటీ సభ్యులుగా దేవ సుదర్శన్‌రెడ్డి, మాధవరం గోవర్ధన్‌రెడ్డి, పగిడిమర్రి రఘురాములు, పెద్దిశెట్టి సుధాకర్, భూతం సైదులు, సయ్యద్ దస్తగిరి, నేనావత్ వేశ్యానాయక్, వాంకునావత్ తావుర్యానాయక్, మేకల దీప, గుండబోయిన రాములు, కాయితి నారాయణరెడ్డి, దొడ్డి సుధాకర్‌ను నియమించారు. మార్కెట్ చైర్‌పర్సన్ జమునా మాధవరెడ్డిని ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పుష్పగుచ్ఛం అందించే అభినందించారు.

వెల్మినేడులో గంగమ్మకు పూజలు


గంగమ్మకు పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

చిట్యాల, సెప్టెంబర్ 29 : ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని వెల్మినేడు పెద్ద చెరువు పూర్తి స్థాయిలో నిండింది. దాదాపు 40 సంవత్సరాల తర్వాత చెరువు నిండి అలుగు పోస్తుండటంతో రైతులు, బీఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం చెరువు వద్ద గంగమ్మకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీశైలం, బొంతల రామకృష్ణారెడ్డి, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, జినుకల ప్రభాకర్, నాతి శ్రీనివాసు, పైళ్ల రఘుమారెడ్డి, మర్రి నర్సింహ, బైకాని నర్సింహ పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

మిర్యాలగూడటౌన్,సెప్టెంబర్29: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బైక్ మెకానిక్ రాము కుటుంబానికి అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నెలకు సరిపడా నిత్యావసరాలు, బియ్యం అందించారు. దాతలను సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్‌షేక్ అభినందించారు. కార్యక్రమంలో తాజ్‌బాబా, సందీప్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

BUSINESS OFFER
★ పెట్టుబడి పెట్టండి.. ప్రతిరోజూ సాయంత్రం లాభాలు పొందండి... వ్యాపారం చేయాలనుకునే వారికి అవకాశం. ఆఫీస్: ఎల్.బి.నగర్, హైదరాబాద్. 8897651635.
NT-338767

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

జిల్లా కేంద్రంలో నాకాబందీ

- సరైన పత్రాలు లేని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 39 బైక్‌లు స్వాధీనం
- మద్యం సేవించిన 33 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

క్లాక్‌టవర్ సెంటర్‌లో నాకాబందీ నిర్వహిస్తున్న పోలీసులు

నీలగిరి, సెప్టెంబర్ 29: నల్లగొండ పట్టణంలో శనివారం రాత్రి డీఎస్పీ శివరాంరెడ్డి వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీసులు సంయుక్తంగా నాకాబందీ నిర్వహించారు. పోలీసులతోపాటు యాంటి డ్రగ్స్ స్నిఫర్ డాగ్స్ టీమ్‌తో కలిసి ఆరు బృందాలను ఏర్పాటు చేసి పలు వాహనాలను సోదా చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే 33 మందిని అదుపులోకి తీసుకున్నారు. సరైన పత్రాలు లేని, రోడ్లపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ హల్‌చల్ చేస్తున్న 39 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం స్టేషన్లవారీగా వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. గంజాయి సేవించినట్లు అనుమానం ఉన్న వారి వద్ద నుంచి సాంపుల్స్ సేకరించి గంజాయి కిట్ ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్, టూటౌన్ సీఐలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, డానియల్‌కుమార్ మాట్లాడుతూ పట్టణంలో నేరాల సంఖ్య పెరుగుతున్నందున నాకాబందీ నిర్వహించినట్లు తెలిపారు. ఎక్కడైన అనుమానితులు కనబడితే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐలు నాగరాజు, సైదాబాబు, సందీప్‌రెడ్డి, సురేశ్, రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భవానీ పూజలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 29 : నల్లగొండలోని 38వ వార్డు శివాజీనగర్‌లో ఆదివారం జరిగిన భవానీ దుర్గామాత పూజల్లో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు, భవానీ మాలదారులు పాల్గొన్నారు.

సక్కుబాయికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల నివాళి

నల్లగొండ సిటీ, సెప్టెంబరు 29 : కనగల్ మండలం ఎం. గౌరారం గ్రామ మాజీ సర్పంచ్ నాగువంచ శేఖర్‌రావు తల్లి సక్కుబాయి ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి గ్రామానికి వెళ్లి సక్కుబాయి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, మాజీ ఎంపీపీ కరీంపాషా, సింగిల్‌విండో చైర్మన్లు వంగాల సహదేవ్‌రెడ్డి, దోటి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీధర్‌రావు, గోన రవీందర్‌రావు, జొన్నలగడ్డ శేఖర్‌రెడ్డి, రేగట్టె మాజీ సర్పంచ్ కడారి కృష్ణయ్య ఉన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 29 :కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలోని నెమ్మాని గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రామన్నపేట మండలం జనంపల్లి గ్రామానికి చెందిన చొప్పరి వెంకటయ్య(55) నార్కట్‌పల్లిలో సైకిల్‌పై తిరుగుతూ సమోసాలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రోజూ మాదిగానే సమోసాలు తీసుకొని సైకిల్‌పై నార్కట్‌పల్లికి బయల్దేరాడు. నెమ్మాని గ్రామంలో రోడ్డు పక్కన సైకల్ ఆపి సమోసాలు అమ్ముతుండగా నార్కట్‌పల్లి నుంచి వస్తున్న కారు వేగంగా అతడిని ఢీకొట్టింది. దాంతో వెంకటయ్య తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం స్థానిక కామినేని దవాఖానాకు తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జాతీయస్థాయి కరాటే పోటీలు ప్రారంభం

మిర్యాలగూడ, సెప్టెంబర్ 29: పట్టణంలోని రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్ సహకారంతో నిర్వహిస్తున్న 22వ జాతీయ కరాటే ఓపెన్ చాంపియన్‌షిప్ పోటీలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కరాటే నేర్చుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. జాతీయ స్థాయి కరాటే పోటీలను మిర్యాలగూడలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మిల్లర్స్ రాష్ట్ర కార్యదర్శి రేపాల మధుసూదన్, ఎంఈఓలు మాలోతు బాలాజీనాయక్, వెంకన్న, ట్రస్మా పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసచారి, డౌహిల్ పాఠశాల కరస్పాండెంట్ సాయిశ్రీనివాస్, నాయకులు అర్జున్, సైదానాయక్ పాల్గొన్నారు.

ఈదులూరు, పరడ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

సీపీఎం రాష్ట్ర నాయకుడు తుమ్మల వీరారెడ్డి


సమావేశంలో మాట్లాతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూర్, సెప్టెంబర్ 29 : గుంతల మయంగా మారిన ఈదులూరు, పరడ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఈదులూరు గ్రామంలో జరిగిన పార్టీ గ్రామ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని గతంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. చెరువు అలుగు నీటిని ఎర్రకుంట, రాయికుంటలోకి మళ్లించాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు ఇటీవల మృతి చెందిన సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీనియర్ నాయకులు అనంతరామశర్మ చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం గ్రామ శాఖ కార్యదర్శిగా మారబోయిన లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా నార్లరాజును ఎన్నుకున్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చెరుకు పెద్దులు, మురారి మోహన్, చిలుముల రామస్వామి, దండెంపల్లి శ్రీను, గుడుగుంట్ల రామకృష్ణ, లక్ష్మీనారాయణ, రాములు, సత్తయ్య, లింగయ్య, నాగరాజు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యకోసం సంస్కరణలు అవసరం

- టీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ కత్తి వెంకటస్వామి


మాట్లాడుతున్న రాష్ట్ర చైర్మన్ కత్తి వెంకటస్వామి

రామగిరి, సెప్టెంబర్ 29 : రాష్ట్రంలో నాణ్యమైన విద్య కోసం విద్యావ్యవస్థలో సంస్కరణలు అవసరమని, అందు కోసం ప్రభుత్వం కృషిచేయాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర చైర్మన్ కత్తి వెంకటస్వామి కోరారు. టీఎల్ఎఫ్ చేపట్టిన మిషన్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఆదివారం నల్లగొండలోని ప్రభుత్వ లెక్చరర్స్ భవనంలో సమాలోచన సదస్సు నిర్వహించారు. సదస్సును ఆయన విద్యావేత్త ఎంవీ గోనారెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యకు 20 నుంచి 25 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యారంగంలో పనిచేస్తున్న అధ్యాపకులందరికీ ఉద్యోగ భద్రత, ఆరోగ్య భరోసా కల్పించాలని కళాశాలల యాజమాన్యాలు 12 నెలల వేతనాలు ఇచ్చేలా ప్రభుత్వం జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీల్లో బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. విద్యావేత్త ఎంవీ గోనారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పరిస్థితి విద్యా వ్యవస్థకు కావాల్సిన అవసరాలు, ఆర్థిక పరమైన తేడాలను వివరించారు. సమావేశంలో ఎంజీయూ ప్రొఫెసర్ అంజిరెడ్డి, టీఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు రజిని, కృష్ణ, శివరాంరెడ్డి, అధ్యాపకులు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

మాల్ మార్కెట్ వైస్‌చైర్మన్‌గా నక్క శ్రీనివాస్

మర్రిగూడ, సెప్టెంబర్ 29 : మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నక్క శ్రీనివాస్‌యాదవ్ నియామకమయ్యారు. డైరెక్టర్లుగా తమ్మడపల్లికి చెందిన మేకల జగన్‌రెడ్డి, యరగండ్లపల్లికి చెందిన జమ్ముల వెంకటేశ్ గౌడ్, కొట్టాలకు చెందిన గంట మల్లయ్యను నియమిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నేడు హ్యాండ్‌బాల్ సీనియర్ జిల్లా జట్టు ఎంపిక

కట్టంగూర్, సెప్టెంబర్ 29 : మండలంలోని చెర్వుఅన్నారం ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హ్యాండ్‌బాల్ సీనియర్ పురుషులు, మహిళల జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు అక్టోబర్ 9 నుంచి 11 వరకు రంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని క్రీడాకారులు ఆధార్‌కార్డుతో ఎంపిక పోటీలకు హాజరు కావాలని కోరారు.

పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గంలో మండల ఉపాధ్యాయులు

మునుగోడు, సెప్టెంబర్ 29 : మునుగోడు మండల కేంద్రానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు పీఆర్‌టీయూ జిల్లా కార్యవర్గానికి ఎన్నికయ్యారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో వీరిని ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్‌కే వలిపాషా, కున్రెడ్డి సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.విలయంరాజు, డి.వెంకట్‌రెడ్డి, డి.రాజేశ్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులుగా బి.నాగేశ్వర్‌రావు, జి.శేఖర్, గంధమల్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వీరికి సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ యూసుఫ్ పాషా, మేకల అన్నెపురెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


నకిరేకల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, వారి గురువులు

నకిరేకల్, సెప్టెంబర్ 29 : నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరనలో సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముస్కు కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, జనార్దన్‌రెడ్డి, కమలమ్మ, నాగేశ్వర్‌రావు, పూర్వ విద్యార్థులు బి.లింగయ్య, సోమేశ్, కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, వెంకన్న పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని నలంద విద్యాలయ ఉన్నత పాఠశాలలో 2002-2003 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక ఎస్ఎల్ఆర్ ఫంక్షన్‌హాల్లో సమ్మేళనం నిర్వహించారు. తమకు చదువు చెప్పిన గురువులు ఆకారపు సత్యనారాయణ, పుచ్చకాయల వెంకట్‌రెడ్డి, వంగాల జానయ్య, ఉమారాణి, నుస్రత్‌అలీ, కట్ట నర్సింహ, రావుల సైదులు, ప్రసాద్, వంగాల శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుంటోజు రమేశ్, ప్రేమ్‌చందర్‌రాజు, స్వరూపారాణి, రుద్రమ్మ, సతీశ్, రాము, మధు, రాజశేఖర్‌రెడ్డి, రాజు, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న టీజీఓ జిల్లా కొత్త కార్యవర్గం

గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

నీలగిరి, సెప్టెంబర్29 : తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మాస్న శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సంఘం సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ సమక్షంలో జిల్లా కమిటీకి ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా గండూరి వెంకటేశ్వర్లు, టి.లక్ష్మణ్‌గౌడ్ వ్యవహరించారు. ఎన్నికల్లో అన్ని పోస్టులకు ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారుల సంక్షేమం కోసం సంఘం సభ్యులు పాటుపడాలన్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న ఒడిదుడుకులను అధిగమిస్తూ సంఘం సభ్యుల సంక్షేమానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు గోనె మోహన్‌రావు, రావిరాల శ్రీనివాసమూర్తి, ఏవీఆర్.రెడ్డి, బేజాల శేఖర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, కొప్పు రాంబాబు పాల్గొన్నారు.

సంఘం జిల్లా కార్యవర్గం

సంఘం గౌరవాధ్యక్షుడిగా ఎండీ ముజీబుద్దీన్, జిల్లా అధ్యక్షుడిగా మాస్న శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడిగా బి.అమరేందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఎండీ. ఇస్మాయిల్, జి.వెంకటేశ్వర్లు, కె.చరిత, కార్యదర్శిగా జె.బాలరాజారెడ్డి, సహాయ కార్యదర్శులుగా ఎండీ. అక్తర్ పర్వేజ్, ఐడీ ప్రసన్న కుమార్, ఆర్.కనకదుర్గ, కోశాధికారిగా కె.సందీప్‌రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎండీ. మహమూద్ అలీ, ప్రచార కార్యదర్శిగా ఎండీ. హనీఫ్, కార్యాలయ కార్యదర్శిగా జాకీర్ అలీ, సాంస్కృతిక కార్యదర్శిగా జె.కాసీం, క్రీడా కార్యదర్శిగా ఎస్. రాజారాం, కార్యవర్గ సభ్యులుగా వి.శివకుమార్, రవీందర్, బి.ప్రసాద్, ఎస్, శ్రావణ్‌కుమార్ ఎన్నికయ్యారు.

కోటి మొక్కలు నాటడమే వాసవీక్లబ్ లక్ష్యం

- క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ

నకిరేకల్ : విద్యార్థులు తయారు చేసిన సీడ్‌బాల్స్‌తో వాసవీ క్లబ్ ప్రతినిధులు

నకిరేకల్, సెప్టెంబర్ 29 : కోటి మొక్కలు నాటడం ద్వారా ప్రపంచ రికార్డు సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జెల రామకృష్ణ తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆర్. రవిచంద్రన్ తలపెట్టిన ప్రపంచ రికార్డు సాధనలో భాగంగా కోటి మొక్కల నాటేందుకు అవసరమైన సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్లబ్ 5 వేల సీడ్‌బాల్ తయారు చేయాలని సూచించారు. నకిరేకల్ వాసవీ కపుల్స్ క్లబ్ ద్వారా 5,250 సీడ్ బాల్స్‌ను పాఠశాల విద్యార్థులు, క్లబ్ సభ్యులు తయారు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కపుల్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ గుండా గోపి, కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు గుండా నరేందర్, ప్రధాన కార్యదర్శి వీరవెల్లి రఘునాథ్, మాజీ అధ్యక్షుడు ఉప్పల సంతోష్, సభ్యులు చందా కృష్ణయ్య, కందగట్ల రామన్న పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ వెంకట్‌రెడ్డి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి

చిట్యాల, సెప్టెంబర్ 29 : నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి సూచించారు. చిట్యాలలోని కనకదుర్గ దేవాలయంలో అక్టోబర్ 3 నుంచి 12 వరకు నిర్వహించనున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులుతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు బుద్ధ విమల, గంజి వెంకటేశం, వనమా నిఖిల్‌కుమార్, రుద్రారం లింగయ్య, జిట్ట సాయిలు, పట్టణ ప్రముఖులు వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, రంగా వెంకటేశ్వర్లు, కాకులారపు బొర్రారెడ్డి, జిట్ట చంద్రకాంత్, ఆగు అశోక్ పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని మహిషాసురమర్ధిని అమ్మవారి ఆలయంలో వచ్చే నెల 3 నుంచి 12 వరకు దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధానార్చకుడు వెల్లటూరి రామ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

సమాజంలో వెనుకబాటుకు గురవుతున్న ముస్లింలు

- ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు తాజుద్దీన్

రామగిరి, సెప్టెంబర్ 29 : ప్రస్తుత సమాజంలో ముస్లింలు వెనుకబాటుకు గురవుతున్నారని, వారి శ్రేయస్సు కోసం పార్టీలకతీతంగా పనిచేసే నాయకత్వం కోసం ప్రజలను చైతన్యం చేయడమే తమ లక్ష్యమని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు రజీయుద్దీన్ అన్నారు. నల్లగొండలోని ఈదారే అఖామత్ ఖానాలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిటీలు వేసినా ముస్లిం మైనార్టీలకు ప్రయోజనం కలుగడం లేదన్నారు. ముస్లింలు తమ హక్కులను కాపాడుకోవడానికి, పేదరిక నిర్మూలనకు ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇస్తూ పోరాటం చేయాలన్నారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. చాంద్‌పాషా, అన్సారీ, మొహితుల్లా, గపూర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

ఆర్థిక సంక్షోభంలోకి భారత్

- సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

దామరచర్ల, సెప్టెంబర్ 29: అప్పుల భారంతో భారత దేశం ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటికే రూ. 150లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. దాంతో పాటు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతున్నాదని విమర్శించారు. ప్రపంచంలో ఇప్పటికే ఆర్థిక సంక్షోభంతో ప్రజల తిరుగుబాటుకు అనేక దేశాల అధ్యక్షులు పారిపోయే పరిస్థితి నెలకొందని, రానున్న రోజుల్లో మన దేశం పరిస్థితి కూడా అలాగే మారే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వినోద్‌నాయక్, నాయకులు ప్రసాద్, ఎస్. పాపానాయక్, కోటిరెడ్డి, దయానంద్, వెంకటయ్య పాల్గొన్నారు.